News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :62 | ఖమ్మం | ఆదివారం, ఏప్రిల్ 20, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## మన రైతులకే సన్నాల బోనస్ దక్కాలి

సన్న బియ్యంలో నూకలపై విపక్షాలది అసత్య ప్రచారం

జిల్లా కలెక్టర్లతో వీసీలో మంత్రి ఉత్తమ్



సన్నధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న క్వింటాకు రూ.500 బోనస్ తెలంగాణ రైతులకే దక్కేలా చూడాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. బోనస్ లబ్ధి పొందేందుకు పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమంగా సన్నవడ్లను ఇక్కడికి తరలించే అవకాశాలు ఉన్నాయన్నారు. వాటిని అడ్డుకునేందుకు సరిహద్దుల్లో చెక్‌పోస్టులు, సీసీ కెమెరాలతో గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ సివిల్ సప్లైస్ భవన్ నుంచి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క ఆదిలాబాద్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ... "రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రేషన్‌లో సన్నబియ్యం

వివరాలు 2లో..



# అభివృద్ధిలో ప్రపంచంతోనే పోటీ

పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి

మూసీ ప్రక్షాళన చేస్తామంటే.. బీజేపీ, బీఆర్ఎస్ అడ్డుకుంటున్నయ్

మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్స్ రాష్ట్ర పురోగతికి కీలకం

ఢిల్లీ పరిస్థితిని చూసి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా?

అభివృద్ధిలో అందరి సహకారం అవసరం

జపాన్‌లో తెలంగాణ వాసులతో సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..


## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల బంకర్ గుర్తింపు

- మరో 12 స్థావరాలు కూడా..
- బంకర్‌లో మెటల్ డిటెక్టర్‌తో అన్వేషిస్తున్న బాంబు డిస్పోజల్ స్క్వాడ్ బృందం



వివరాలు 2లో..

## ఆఫ్ఘనిస్థాన్ లో భూకంపం... భారత్, పాక్ లోనూ ప్రకంపనలు



- ఆఫ్ఘనిస్థాన్‌లో 5.8 తీవ్రతతో భూకంపం నమోదు
- ఉత్తర భారత్‌లోని ఢిల్లీ, జమ్మూకశ్మీర్‌లో ప్రకంపనలు
- పాకిస్థాన్‌లో పలు ప్రాంతాల్లో కంపించిన భూమి

వివరాలు 2లో..

## 'ఏమీ తెలియక అమ్మను కష్టపెట్టా

.. భావోద్వేగానికి గురైన హరీశ్‌రావు



- చిన్నారి మాటలకు కన్నీళ్లు పెట్టుకున్న హరీశ్ రావు
- సిద్దిపేటలో విద్యార్థుల కోసం బీభద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే కార్యక్రమం
- ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి
- ఓ విద్యార్థిని ఎమోషనల్ మాటలకు హరీశ్ రావు కంటతడి

వివరాలు 2లో..

"నాలుగు మంచి మాటలు... అర్థమయ్యేలా విడమరచి చెబితే, జీవితానికి అన్వయిస్తూ వివరిస్తే ఎవ్వరైనా సరే తమను తాము అవలోకనం చేసుకుంటారు. మార్పును సాదరంగా ఆహ్వానిస్తారు" అనేందుకు సిద్దిపేటలో చోటుచేసుకున్న ఈ ఉదంతమే ఉదారహరణ. వేసవి సెలవుల్లో సమయాన్ని వృథా చేసుకోకుండా, తెలిసీ తెలియని పనులతో ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు పలు ప్రైవేటు

## మెగా డీఎస్సీ ప్రకటన నేడే


- ఉదయం 10 గంటల నుంచి పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో సమాచారం
- 'ఎక్స్'లో షెడ్యూల్ విడుదల చేసిన మంత్రి లోకేశ్
- రాష్ట్రవ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ

వివరాలు 2లో..

మెగా డీఎస్సీ-2025 నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ ఆదివారం విడుదల చేయనుంది. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను ప్రభుత్వం భర్తీ చేయనుంది. మెగా డీఎస్సీ షెడ్యూల్‌ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శనివారం 'ఎక్స్' ద్వారా విడుదల చేశారు. 'ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీ కల సాకారమవుతోంది. మ్యానిఫెస్టోలోని కీలక హామీని నెరవేరుస్తూ 16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ ఆదివారం ఉదయం 10 గంటలకు విడుదల కానుంది. అంకితభావం, అర్హత కలిగిన ఉపాధ్యాయుల నియామకం ద్వారా



## కొనసాగుతున్న ఉపరితల ద్రోణి... ఏపీకి వర్ష సూచన



- మహారాష్ట్ర నుంచి తమిళనాడు వరకు ద్రోణి
- సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతున్న ద్రోణి
- ఏపీలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

వివరాలు 2లో..

## కాంగ్రెస్ పార్టీ అణుబాంబులాంటిది

- కాంగ్రెస్ దృష్టి బీఆర్ఎస్ పై పడిందన్న మల్లారెడ్డి
- ఆ పార్టీని మటాష్ చేయాల్సిందేనని వ్యాఖ్య
- జపాన్ సైనికుల మాదిరి మనం పోరాడాలని పిలుపు



బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి మరోసారి వార్తల్లో నిలిచారు. కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ అణుబాం బులాంటిదని... దాని దృష్టి బీఆర్ఎస్ పై పడిందని అన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీని మటాష్


వివరాలు 2లో..

## ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు హైదరాబాద్ హైడ్రా షాక్

కొండాపూర్ లోని ఫామ్ హౌస్ కూల్చివేత

హైడ్రా దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది హైడ్రా.. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం

వివరాలు 2లో..




## హైదరాబాద్ ఎమ్మెల్సీ ఓటింగ్ ను బాయ్ కాట్ చేసిన బీఆర్ఎస్



హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికీ ఓటు వేయొద్దు.. ఆ రోజు ఎన్నికల్లో పాల్గొనవద్దని ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ 19న గ్రేటర్ బీఆర్ఎస్ నేతలతో సమావేశమైన కేటీఆర్..

వివరాలు 2లో..



## వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చక్రం తిప్పింది విజయసాయే

- విజయసాయిరెడ్డికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన వైవీ సుబ్బారెడ్డి
- జగన్ కోటరీ గురించి తీవ్ర విమర్శలు గుప్పించిన విజయసాయిరెడ్డి
- వైసీపీపై అభియోగాలు మోపేందుకు విజయసాయి చూస్తున్నారన్న సుబ్బారెడ్డి

వివరాలు 2లో..

# మన రైతులకే సన్నాల బోనస్ దక్కాలి

- మొదటి పేజి తరువాయి

పంపిణీపై ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారంపై యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి. సన్నబియ్యంలో 25% వరకు నూకలు ఉండవచ్చని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) నిబంధనలు చెబుతున్నాయి. ఇక ఫిలిప్పీన్స్‌తో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా మొదటి విడత 12,500 టన్నుల బియ్యం పంపించాం. రెండోవిడత పంపిణీకి రంగం సిద్ధమైంది" అని పేర్కొన్నారు. దేశంలోనే అరుదైన రికార్డు: "తెలంగాణలో ఖరీఫ్, రబీ సీజన్లు కలిపితే ఒక్క ఏడాదిలోనే 281 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుంది. ఇది ఉమ్మడి ఏపీతోపాటు యావత్ భారతదేశంలోనే అరుదైన రికార్డుగా నమోదవుతుంది. ఖరీఫ్‌లో 66.7 లక్షల ఎకరాల్లో సాగైన వరి నుంచి 153.5 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది. రబీలో 57 లక్షల ఎకరాల్లో సాగైన వరి నుంచి 127.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. అందులో 70.13 లక్షల టన్నుల కొనుగోలుకు ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లను, మౌలిక సదుపాయాల్ని పర్యవేక్షించాలి. వర్షాలు కురుస్తున్నందున కొనుగోళ్లను వేగవంతం చేయాలి. వాతావరణ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించడంతోపాటు ధాన్యం తడవకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. సేకరిస్తున్న వడ్లను మార్కెట్ కమిటీలు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు చెందిన గోదాములతోపాటు ప్రైవేటు గోదాముల్లోనూ నిలువ చేయాలి" అని ఉత్తమ్ ఆదేశించారు. 7,337 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం: రాష్ట్రంలో 8,329 కొనుగోలు కేంద్రాలకు 7,337 అందుబాటులోకి తెచ్చినట్లు అధికారులు తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి, సిద్దిపేట, నల్లగొండ జిల్లాల్లో పూర్తిస్థాయిలో ప్రారంభించామని, మిగిలిన జిల్లాలో వరికోతలను దృష్టిలో పెట్టుకుని ప్రారంభిస్తున్నట్లు వివరించారు. ఆయా కేంద్రాలకు 8.51 లక్షల టన్నుల ధాన్యం రాగా 5.77 లక్షల టన్నులు కొనుగోలు చేశామని, అందులో సన్నరకాలు 3.79 లక్షల టన్నులు, దొడ్డురకాలు 1.98 లక్షల టన్నులు ఉన్నట్లు వెల్లడించారు. మొత్తంగా 17.5 కోట్ల గన్ని బ్యాగుల అవసరముండగా ప్రస్తుతం 9.23 కోట్ల బ్యాగులు అందుబాటులో ఉన్నాయన్నారు. సమావేశంలో కమిషనర్ డీఎస్ చౌహాన్, డైరెక్టర్ వీఎస్ఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

**సన్న బియ్యం ఓ గేమ్ ఛేంజర్**
**'ఎక్స్'లో సీఎం రేవంత్‌రెడ్డి**

పేదల ఆకలి తీర్చడంలో ప్రజా ప్రభుత్వ ఆశయం సాకారమవుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. శనివారం 'ఈనాడు'లో 'ఫలించిన సన్నబియ్యం పథకం' శీర్షికతో ప్రచురితమైన కథనం క్లిప్‌ను తన 'ఎక్స్' ఖాతాకు జోడిస్తూ సీఎం ఈ పోస్ట్ చేశారు. 'సన్న బియ్యం ఒక గేమ్ ఛేంజర్ అన్న నా నమ్మకం నిజమవుతోంది. సంక్షేమ చరిత్రలో సన్న బియ్యం సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. ఇది పేదల పట్ల, మధ్య తరగతి ప్రజల పట్ల మా కమిట్‌మెంట్‌కు నిదర్శనం' అని సీఎం ఆ సందేశంలో పేర్కొన్నారు

# అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ

అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. శనివారం (ఏప్రిల్ 19) జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్?లోని తెలుగు వారు భాగం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని.. రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీనది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడు తున్నారని మండిపడ్డారు.ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని.. ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.

# 'ఏమీ తెలియక అమ్మను కష్టపెట్టా
## .. భావోద్వేగానికి గురైన హరీశ్‌రావు

- మొదటి పేజి తరువాయి

పాఠశాలల యాజమాన్యాలు స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో "భద్రంగా ఉండాలి... భవిష్యత్తులో ఎదగాలి" పేరిట శనివారం ఒక ఫంక్షన్‌హాల్‌లో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు నిర్వహించాయి. హరీశ్ మాట్లాడిన తర్వాత వ్యక్తిత్వ వికాస శిక్షకుడు తల్లిదండ్రుల గొప్పతనం గురించి వివరించారు. అనంతరం సిద్దిపేటకు చెందిన నాగరాజు, విజయ దంపతుల కుమార్తె సాత్విక(ఏడో తరగతి)ను వేదికపైకి ఆహ్వానించారు. ఆ బాలిక మాట్లాడుతూ... "నా చిన్నప్పుడే మా నాన్న చనిపోయారు. ఏమీ తెలియక అమ్మను చాలాసార్లు ఇబ్బంది పెట్టా. అయినా, మా అమ్మే అన్నీతానై నన్ను చదివిస్తోంది. ఇకపై ఆమెను ఇబ్బంది పెట్టబోను" అంటూ రోదించడంతో హరీశ్‌రావుతోపాటు అక్కడున్న వారంతా భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. హరీశ్‌రావు చిన్నారిని కూర్చోబెట్టుకొని వివరాలు ఆరా తీశారు. తర్వాత సాత్విక తల్లితో ఫోన్లో మాట్లాడారు. భవిష్యత్తులో చిన్నారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# మెగా డీఎస్సీ ప్రకటన నేడే

- మొదటి పేజి తరువాయి

పాఠశాలలు, కమ్యూనిటీల సాధికారతలో ఇది ఒక చరిత్రాత్మక ముందడుగు. ఓర్పు, పట్టుదలతో ఎదురుచూసిన ఔత్సాహికులందరికీ ఆల్‌ది బెస్ట్' అని లోకేశ్ పోస్టు చేశారు. మెగా డీఎస్సీకి సంబంధించిన పూర్తి సమాచారం, సంబంధిత జీవోలు, ఉపాధ్యాయ పోస్టుల వివరాలు, పరీక్షా షెడ్యూలు, సిలబస్, సహాయ కేంద్రాల వివరాలు పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి అందుబాటులో ఉంచనున్నట్లు డైరెక్టర్ విజయరామరాజు తెలిపారు.

**రాష్ట్ర స్థాయిలో 259.. జోనల్ స్థాయిలో 2వేల పోస్టులు**

మెగా డీఎస్సీలో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనుంది. వీటిలో జిల్లా స్థాయిలో 14,088, రాష్ట్ర, జోనల్ స్థాయిలో 2,259 పోస్టులున్నాయి. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తులు, పురపాలక, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, జువెనైల్ సంక్షేమ పాఠశాలల్లోని ఖాళీలకు జిల్లా స్థాయిలో నియామకాలు చేపడతారు. బధిర, అంధుల పాఠశాలలు, ఏపీ రెసిడెన్షియల్, ఏపీ ఆదర్శ పాఠశాలలు, సాంఘిక, బీసీ, గిరిజన సంక్షేమ పాఠశాలల్లోని పోస్టులను రాష్ట్ర, జోనల్ స్థాయిల్లో భర్తీ చేయనున్నారు. అన్ని రకాల ఎస్జీటీ పోస్టులు 6,599, స్కూల్ అసిస్టెంట్లు 7,487, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు రెండు కలిపి 14,088 పోస్టులున్నాయి. రాష్ట్ర స్థాయి పోస్టులు 259. జోన్-1లో 400, జోన్-2లో 348, జోన్-3లో 570, జోన్-4లో 682 పోస్టులు ఉన్నాయి. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తు, పురపాలక పాఠశాలల్లో మొత్తం 13,192 ఖాళీలు ఉండగా.. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో 881, జువెనైల్ పాఠశాలల్లో 15, రాష్ట్ర స్థాయిలో భర్తీ చేసే బధిరులు, అంధుల పాఠశాలల్లో 31 పోస్టులు ఉన్నాయి. ప్రిన్సిపల్, పీజీటీ, టీజీటీ పోస్టులకు పేపర్-1గా ఆంగ్ల భాష నైపుణ్య పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వారికి 60 మార్కులు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 50 మార్కులు వస్తేనే అర్హత సాధించినట్లు పరిగణిస్తారు. ఇందులో అర్హత సాధిస్తేనే పేపర్-2 మార్కులు లెక్కిస్తారు.ప్రిన్సిపల్, పీజీటీలకు 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. టీజీటీ, స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ పోస్టులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వెయిటేజీ 20 శాతం ఉంటుంది.

**ఇదీ షెడ్యూల్**

ఏప్రిల్ 20- మే 15: ఆన్‌లైన్ ద్వారా ఫీజుల చెల్లింపు, దరఖాస్తుల స్వీకరణ
మే 20 నుంచి: నమూనా పరీక్షలు
మే 30 నుంచి: హాల్‌టికెట్ల డౌన్‌లోడ్
జూన్ 6 నుంచి జులై 6 వరకు: పరీక్షలు
అన్ని పరీక్షలు పూర్తయిన రెండో రోజున ప్రాథమిక 'కీ' విడుదల
తర్వాత ఏడు రోజులపాటు అభ్యంతరాల స్వీకరణ
అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన ఏడు రోజుల తర్వాత తుది 'కీ' విడుదల
ఆ తర్వాత వారం రోజులకు మెరిట్ జాబితా ప్రకటన

# వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చక్రం తిప్పింది విజయసాయే

ఏపీ లిక్కర్ స్కామ్ కేసు విచారణకు రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి నిన్న హాజరైన సంగతి తెలిసిందే. విచారణ అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ జగన్ కోటరీ గురించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కోటరీ వల్ల తాను చాలా ఇబ్బంది పడ్డానని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో విజయసాయిరెడ్డికి వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.
వైసీపీ నుంచి వెళ్లిపోయిన తర్వాత పార్టీపై ఏదోరకంగా అభియోగాలు మోపాలని విజయసాయి చూస్తున్నారని సుబ్బారెడ్డి అన్నారు. ఆయన చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని చెప్పారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు చక్రం తిప్పింది విజయసాయేనని... పార్టీలో కోటరీ ఉందో, లేదో ఆయనకు తెలియదా? అని ప్రశ్నించారు. కోటరీ నడిపింది ఎవరో ఆయనకు తెలియదా? అని అడిగారు.
వైసీపీలో నెంబర్ 2 నుంచి 2 వేల స్థానానికి పడిపోయానని విజయసాయి అన్నారని... పార్టీలో నెంబర్ 2 అనేదే లేదని నెంబర్ వన్ నుంచి 100 వరకు అన్నీ జగనేనని సుబ్బారెడ్డి చెప్పారు.
వైసీపీ హయాంలో ఎలాంటి స్కాములు జరగలేదని... తమ పార్టీ నేతలపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందని విమర్శించారు. లిక్కర్ స్కామ్ అంటూ కొందరిని భయపెట్టి లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అన్నింటిపైనా న్యాయపోరాటం చేస్తామని చెప్పారు.

# కొనసాగుతున్న ఉపరితల ద్రోణి... ఏపీకి వర్ష సూచన

ఉత్తర మధ్య మహారాష్ట్ర నుంచి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ఉపరితల ద్రోణి ఏర్పడింది. ఈ ద్రోణి తెలంగాణ, కర్ణాటక, రాయలసీమ, తమిళనాడు మీదుగా కొనసాగుతోంది. సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో
ఉపరితల ద్రోణి విస్తరించి ఉందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. కాగా, ద్రోణి ప్రభావంతో కోస్తాంధ్రలో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది.
కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడతాయని, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ సంస్థ పేర్కొంది. రాయలసీమలోనూ ఇదే తరహాలో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ నెల 25 వరకు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని తెలిపింది. కాగా, ఏపీలో రాగల 4 రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశముందని, ఆ తర్వాత స్వల్పంగా తగ్గవచ్చని ఐఎండీ వివరించింది.

# ఆఫ్ఘనిస్థాన్ లో భూకంపం... భారత్, పాక్ లోనూ ప్రకంపనలు

- మధ్యాహ్నం ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన భూకంపం ప్రభావం ఉత్తర భారతదేశంపైనా పడింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్, జమ్మూకశ్మీర్ సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించడంతో ప్రజలు స్వల్ప భయాందోళనలకు గురయ్యారు. అయితే, భారత్‌లో ఎక్కడా ఆస్తి లేదా ప్రాణ
నష్టం జరిగినట్లు తక్షణ సమాచారం లేదు. ఇదే సమయంలో పాకిస్థాన్‌లోనూ భూమి కంపించింది. భారత జాతీయ భూకంప అధ్యయన కేంద్రం (National Center for Seismology – NCS) వెల్లడించిన వివరాల ప్రకారం, శనివారం మధ్యాహ్నం 12:17 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.8గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా ఉత్తర భారతదేశంలోని ఢిల్లీ-ఎన్‌సీఆర్, జమ్మూకశ్మీర్ వంటి ప్రాంతాల్లో భూమి కొద్దిసేపు కంపించింది. శ్రీనగర్‌లోని ఒక కార్యాలయంలో పనిచేస్తున్న వ్యక్తి మాట్లాడుతూ, "నేను కూర్చున్న కుర్చీ కదలడంతో భూమి కంపించినట్లు గ్రహించాను" అని తెలిపారు. ప్రకంపనలతో కొద్దిసేపు ఆందోళన నెలకొన్నప్పటికీ, భారత్‌లో ఇప్పటివరకు ఎలాంటి నష్టం జరిగినట్లు వార్తలు రాలేదని, పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిసింది. కాగా, పాకిస్థాన్‌లో కూడా భూ ప్రకంపనలు సంభవించాయి. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:47 గంటలకు 5.9 తీవ్రతతో భూకంపం వచ్చినట్లు పాకిస్థాన్ నేషనల్ సీస్మిక్ మానిటరింగ్ సెంటర్ (%చీూవీజ%) పేర్కొంది. దీని భూకంప కేంద్రం ఆఫ్ఘనిస్థాన్-తజికిస్థాన్ సరిహద్దు ప్రాంతంలో, భూమికి 94 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు గుర్తించారు. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్, లాహోర్, రావల్పిండి,
పెషావర్ నగరాలతో పాటు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా రాష్ట్రంలోని లోయర్ దిర్, బజౌర్, మలకంద్, నౌషెరా, దిర్ బాల, షబ్కదర్, మొహమండ్ వంటి పలు ప్రాంతాల్లో భూమి తీవ్రంగా కంపించింది. దీంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, పాకిస్థాన్‌లో కూడా ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. పాక్ లోని ఈ ప్రాంతంలో వారం రోజుల వ్యవధిలో భూకంపం రావడం ఇది రెండోసారి. గత శనివారం కూడా పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌తో పాటు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా, పంజాబ్ ప్రావిన్స్‌లలోని కొన్ని ప్రాంతాల్లో 5.5 తీవ్రతతో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ భూకంపాల ముప్పు ఎక్కువగా ఉన్న ప్రాంతం కాగా, 2005లో సంభవించిన భారీ భూకంపం 74,000 మందికి పైగా ప్రాణాలను బలితీసుకుంది.

# హైదరాబాద్ ఎమ్మెల్సీ ఓటింగ్ ను బాయ్ కాట్ చేసిన బీఆర్ఎస్

- మొదటి పేజి తరువాయి

ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ లో పాల్గొనకుండా విప్ కూడా జారీ చేస్తామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు ఎవరూ ఓటుకు వెళ్లొద్దని..ఒక వేళ ఓటు వేస్తే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు కేటీఆర్. గ్రేటర్ ఎన్నికలో బలం లేనందునే పోటీకి దూరంగా ఉన్నామని చెప్పారు కేటీఆర్. గ్రేటర్ ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ,ఎంఐఎం పోటీచేస్తున్నాయి. కాంగ్రెస్ పోటీకి దూరంగా ఉంటుంది.బీఆర్ఎస్ పోటీ చేయడం లేదు. అయితే బీజేపీకి బీఆర్ఎస్ మద్దతిస్తుందని ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే అసలు ఎవరికీ ఓటు వేయొద్దని..పోలింగ్ లోనే పాల్గొనద్దని కేటీఆర్ సూచించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలో బలం లేకున్నా బీజేపీ పోటీ చేస్తుంది.

**దీంతో ఎంఐఎం గెలుపు ఖాయమని చెప్పవచ్చు.**

మొత్తం 112 ఓట్లలో ఎంఐఎంకు మెజారిటీ 49 ఓట్లు ఉన్నాయి. బీజేపీకి 22 ఓట్లే ఉన్నాయి. బీఆర్ఎస్ దూరంగా ఉండటంతో ఓట్ల సంఖ్య తగ్గనుంది.దీంతో మజ్లీస్ పార్టీ సొంత ఓట్లతోనే ఎమ్మెల్సీ ఎన్నికలో గెలిచే అవకాశం ఉంది. ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుండగా..25న కౌంటింగ్ జరగనుంది.బీజేపీ తరపున గౌతం రావు , ఎంఐఎం తరపున మీర్జా రియాజ్ ఉల్ హసన్ నామినేషన్ దాఖలు చేశారు.

# కాంగ్రెస్ పార్టీ అణుబాంబులాంటిది

- మొదటి పేజి తరువాయి

చేయాల్సిందేనని చెప్పారు. కేటీఆర్ అధ్యక్షతన ఈరోజు కీలక సమావేశం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మల్లారెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలన దారుణంగా ఉందని, ఆ పార్టీని మటాష్ చేయాల్సిందేనని మల్లారెడ్డి చెప్పారు. అణుబాంబులాంటి కాంగ్రెస్ పై జపాన్ సైనికుల మాదిరి మనం పోరాటం చేయాలని అన్నారు. అప్పుడే గులాబీ పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. పార్టీ కోసం ఇప్పుడు ఎవరైతే కష్టపడతారో భవిష్యత్తులో వారికే పదవులు వస్తాయని తెలిపారు. ఈ సమావేశానికి వచ్చిన నేతలు భవిష్యత్తులో ఎంపీలు, మంత్రులు కావచ్చని ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు.

# ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు హైదరాబాద్ హైడ్రా షాక్

- మొదటి పేజి తరువాయి

( ఏప్రిల్ 19 ) కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు తెలిపారు అధికారులు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. సర్వే నంబర్ 79లో ఉన్న 39 ఎకరాల్లో ఉన్న కమర్షియల్ షెడ్లను కూల్చేశారు హైడ్రా అధికారులు. ఈ క్రమంలో కూల్చివేతలు అడ్డుకునేందుకు ప్రయత్నించారు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ కుటుంబసభ్యులు. పోలీసు బందోబస్తు మధ్య ఫామ్ హౌస్ కూల్చివేతలు చేపట్టారు అధికారులు. సర్వే నంబర్ 79లో ఎలాంటి నిర్మాణంకు చేపట్టవద్దని బోర్డు ఏర్పాటు చేశారు అధికారులు.

# ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల బంకర్ గుర్తింపు

తెలంగాణ సరిహద్దులోని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపుర్ జిల్లా ముర్కరాజుగుట్టల అడవుల్లో భద్రతా బలగాలు.. మావోయిస్టుల బంకర్‌ను గుర్తించాయి. ఆ వివరాలను శనివారం పోలీసులు వెల్లడించారు. కోబ్రా 208 బెటాలియన్‌కు చెందిన బలగాలు జీడిపల్లి బేస్‌క్యాంపు నుంచి సమీప అడవుల్లో గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో ముర్కరాజుగుట్టల ప్రాంతంలో కాంక్రీట్‌తో నిర్మించిన బంకర్ కనిపించింది. మందుపాతరలు ఉన్నాయేమోనన్న అనుమానంతో బాంబుడిస్పోజల్ స్క్వాడ్ (బీడీఎస్) బృందం దాన్ని నిశితంగా పరిశీలించింది. బంకర్‌లో ఉన్న 6 సోలార్ ప్లేట్లు, 6 జెర్కిన్లు, 2 సీలింగ్ ఫ్యాన్లు, మావోయిస్టుల యూనిఫాంలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. దానికి సమీపంలోనే దాక్కునేందుకు వీలుగా మావోయిస్టులు రేకులతో ఏర్పాటుచేసుకున్న మరో 12 స్థావరాలను కూడా భద్రతా బలగాలు గుర్తించాయి. అనంతరం వాటిని తనిఖీ చేసి ధ్వంసం చేశాయి. ఈ ప్రాంతంలో హిడ్మాతో పాటు మావోయిస్టు అగ్రనేతలు కొందరు తాత్కాలికంగా స్థావరం ఏర్పాటు చేసుకునేవారని పోలీసులు పేర్కొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయం

- జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్
- సన్నబియ్యం లబ్ధిదారిని ఇంట్లో భోజనం





సి కె న్యూస్ ప్రతినిధి:కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయమని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తనయుడు తుమ్మల యుగంధర్ స్థానిక డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి పాకలపాటి విజయ నిర్మల శేషగిరి తో కలిసి సన్నబియ్యం సంబరాల్లో భాగంగా ఖమ్మం నగరంలో 42వ డివిజన్ లో సన్నబియ్యం లబ్ధిదారు కొప్పుల విజయలక్ష్మి ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల కడుపు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలోనే ఎక్కడా లేని విధంగా పెద్దలందరూ కడుపు నిండా తినాలనే ఒక మంచి నిర్ణయంతో సన్నబియ్యం పంపిణీ కి శ్రీకారం చుట్టడం చరిత్రలో నిలుస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు %వీణ%.ఖాదర్ బాబా, ఆశ్రీఫ్,డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా,సామద్,కుమ్మరినరేష్,మహబూబ్,గౌస్,షోకత్, మైబు, ముజైద్,అశోక్,నాగేంద్ర కుమార్,చక్రి, రషీద్,రమేష్,రాంబాబు,రాజీ,సురేష్,నిర్మల,పర్వీన్,నసీమ,

## క్రీడాకారులను ప్రోత్సహిస్తు షటిల్ బ్యాట్స్, షటిల్ నెట్ షటిల్ కాక్స్ అందజేత

- అయిత పరంజోతి





ఏప్రిల్ 19 ( సీ కే న్యూస్) :
చేగుంట మండల కేంద్రంలో గల ప్రముఖులు సంఘ సేవకులు అయిత పరంజ్యోతి, యువకులను ప్రోత్సహిస్తు వారికి షటిల్ బ్యాట్స్, నెట్, కాక్స్ అందజేసిన, అయిత పరంజ్యోతి మార్చి 26 న తన పుట్టినరోజు నాడు విష్ణు ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో మాకు షటిల్ బ్యాట్స్, నెట్, కాక్స్ ఇవ్వగలరని కోరగా, స్పందించి, మాట ఇచ్చారు. తన మాట ప్రకారం విష్ణు అండ్ ఫ్రెండ్స్ కి శుక్రవారం నాడు షటిల్ బ్యాట్స్ నెట్ కాక్స్ అందజేసినారు. అలాగే పరంజ్యోతికి శాలువా కప్పి సన్మానించినారు. విష్ణు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే కాదనకుండా మాకు అందజేసినందుకు పరంజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పరంజ్యోతి అందరితో కలిసి షటిల్ గేమ్ అందరితో ఆడినారు. ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి తో పాటు, టైలర్ శ్రీను, ఆవుసుల కృష్ణ, సిద్దిరాములు, మనోహర్, న్యాలపల్లి సతీష్, విష్ణు, ప్రశాంత్ కుమార్, ప్రవీణ్ కుమార్, ప్రకాష్, రాజు, సురేష్, నరేష్, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం లో 10 ఆసుపత్రుల సీజ్

- ముఖ్యమంత్రి సహాయ నిధి బిల్లుల జారీలో అవకతవకలు



సి కె న్యూస్ ప్రతినిధి:చికిత్సలు చేయించుకోకుండానే నకిలీ బిల్లులు సృష్టించి ముఖ్యమంత్రి సహాయని నిధి నుండి నిధులను కాజేసిన వ్యవహారంలో జిల్లాలోని 10 ఆసుపత్రులపై విజిలెన్స్ విభాగం మరియు వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర అధికారుల బృందం చేసిన తనిఖీలు ఆధారంగా హెల్త్ డైరెక్టర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి నుండి ఆ పది ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ వెంటనే రద్దుచేసి మూసివేయాలని వచ్చిన ఆదేశాల మేరకు దిగివ తెలిపిన ఆ పది ఆసుపత్రులకు 1) శ్రీ వినాయక హాస్పిటల్ 2) శ్రీ కర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 3) సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 4) వైష్ణవి హాస్పిటల్ 5) సుజాత హాస్పిటల్ 6) ఆరెంజ్ హాస్పిటల్ 7) న్యూ అమృత హాస్పిటల్ 8) మేఘ శ్రీ హాస్పిటల్స్ 9) డాక్టర్ జే.ఆర్. ప్రసాద్ హాస్పిటల్ 10) గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని డి యం %ఒ% హెచ్ ఓ ఓ ప్రకటన విడుదల చేసారు

# సీఎంఆర్ఎఫ్ తో నిరుపేదలకు ఊరట

- ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీలో దయాకర్ రెడ్డి



సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగింది. 101మంది లబ్ధిదారులకు సుమారు రూ. 35లక్షల విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుందని అభివర్ణించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు.

## రన్ ఫర్ జీసస్ ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగందర్



సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : గుడ్ ఫ్రైడే , ఈస్టర్ పండుగ సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ నుండి క్రైస్తవులు రన్ ఫర్ జీసస్ ర్యాలీని జిల్లా కన్వీనర్ పాస్టర్ చల్లగుండ్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగందర్ , తుంపాల కృష్ణ మోహన్ లు పాల్గొని జండా ఊపి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపి యేసు క్రీస్తు ప్రభువు మరణించి తిరిగి బ్రతకడం గొప్ప విషయం . ఈ గొప్ప దేవుడిని మనం ఆరాధించడం చాలా మంచిది . ప్రభువు ఆశీర్వాదాలు మనకందరికీ వుండాలని ఆకాంక్షించారు . జి టి ఎస్ ఎస్ సంస్థ రెవరెండ్ బిషప్ జాకబ్ ప్రారంభం ప్రార్ధన చేశారు .ఈ ర్యాలి ఖమ్మం పట్టణములోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి ట్యాంక్ బండ్ వరకు కొనసాగింది . ఈ కార్యక్రమములో చాలా మంది ప్రముఖులు పాస్టర్స్ ఎర్నెస్ట్ పాల్ , ఏర్పుల ప్రభాకర్ రావు , జాకబ్ ఐపిసి , ప్రభు ప్రకాష్ , వేముల సత్యం , చిన్ని డేవిడ్ , రమేష్ పాల్ , జయరావు , సురేష్ , ఆనంద్ పాల్ , తిమోతి , బాలస్వామి , పాల్ సంజీవరావు , పాల్ రాజ్ , సామ్యేల్ ఫిన్ని , రవికిరణ్ , ఐజెక్ , శ్యామ్ బాబు , పాల్ చర్చి పెద్దలు , క్రైస్తవులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని రన్ ఫర్ జీసస్ ర్యాలీని విజయవంతం చేశారు .

## కళ్యాణ లక్ష్మి మరియు షాదీముబారక్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



సి కె న్యూస్ ప్రతినిధి: తల్లాడ మండలం తల్లాడ ఆర్ బి గార్డెన్స్ లో తల్లాడ మండలం కు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు 63 మందికీ మరియు షాదీముబారక్ చెక్కులు 7 మందికి మొత్తం 70 మందికి 70,08,120 రూపాయలు విలువ గల చెక్కులు లబ్ధిదారులకు అందించిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర%శీ% లో ఇచ్చిన హామీలు మాత్రమే కాకుండా ఇవ్వని హామీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రులు బట్టి , తుమ్మల , పొంగులేటి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంది అని తెలిపారు..ఈ కార్యక్రమ%శీ% లో తహశీల్దార్, ఎంపీడీఓ, ప్రభుత్వ అధికారులు, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు..,

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేయాలి..

**రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి.**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 19,రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి యాసంగి 2024-25 సీజన్ ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డి. ఎస్. చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో యాసంగి వడ్ల కొనుగోలు, సన్న బియ్యం పంపిణీ, త్రాగునీటి సరఫరా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కొరకు రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, రాష్ట్రంలో 8 వేల 329 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయాలని, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, అధికారులు గోదాములలో ఉన్న సన్న బియ్యం నిల్వలను పరిశీలించాలని, నాణ్యత పరిశీలించాలని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటి ప్రాజెక్టుల నుండి తరలించడానికి మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, స్థానిక సంస్థల అతను కలెక్టర్ విద్యాచందన తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి బియ్యం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, నల్లా కనెక్షన్ లేని ప్రాంతాలకు వాటర్ ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు , జిల్లా నీటి పారుదల శాఖ ఈ ఈ అర్జున్ రావు , మిషన్ భగీరథ ఈఈ లు తిరుమలేష్, నలిని, పౌరసరఫరాల శాఖ అధికారులు త్రినాథ్ బాబు, రుక్మిణి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## వలిగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం.

మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి పట్టణ అధ్యక్షులు ఎండి అప్రాజ్ ఆధ్వర్యంలో.



సి కె న్యూస్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాలులో.
ఈరోజు టిఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సన్నహక సమావేశం నిర్వహించినారు.
మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కార్యకర్తలకు మండల నాయకుల ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.
ఈనెల 27వ తారీఖు న వరంగల్ లో జరిగే టిఆర్ఎస్ పార్టీ 25వ పార్టీ ఆవిర్భావ రజితోత్సవ మహాసభ ను విజయవంతం చేయాలని, ప్రతి గ్రామ శాఖ నుండి ముఖ్య కార్యకర్తలను సమన్వయంపరిచి, ఈ సమావేశానికి తరలి వచ్చే విధంగా కార్యకర్తలను ఏకం చేసి, టిఆర్ఎస్ పార్టీ 25వ రజితోత్సవ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ప్రతి కార్యకర్తను కోరుతూ మాట్లాడినారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు, మొగుళ్ల శ్రీనివాస్ సురకంటి వెంకటరెడ్డి పడమటి మమతారెడ్డి పలుసం రమేష్ దేగల పాండు మద్దెల మంజుల కొముర్రెల్లి సంజీవరెడ్డి ఐటి పాముల ప్రభాకర్ తుమ్మల వెంకటరెడ్డి అప్రోచ్ ముద్దసాని కిరణ్ రెడ్డి పలుసం రాజు పసల అన్న మేరీ శాంతి కుమార్ బొడ్డు పెల్లి కృష్ణ బొడిగలింగస్వామి మారయ్య మరియు అన్ని గ్రామాల నుండి గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ ముఖ్య కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ కార్యాలయంలో కొండరెడ్ల అధికారిగా చందా నరేష్ నియామకం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 19,ఐటీడీఏ కార్యాలయంలోని కొండరెడ్ల విభాగంలో కొండరెడ్ల అధికారిగా (పి వి టి జి ) చందా నరేష్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన దమ్మపేట మండలం తాసిల్దారుగా పని చేస్తున్న ఆయనను భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో కొండరెడ్ల విభాగం ఖాళీగా ఉన్న పోస్టులో కొండరెడ్ల గిరిజనుల సంక్షేమ అధికారిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినందున ఐటీడీఏ కొండ రెడ్ల విభాగం అధికారిగా బాధ్యతలు తీసుకున్నానని, మారుమూల ప్రాంతాలలో నివసించే కొండ రెడ్ల గిరిజనుల కుటుంబాలకు నా వంతు సహకారం అందించి వారి అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

# వెదురు సాగు పై అవగాహన కల్పించాలి.

– సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 19,** జిల్లాలో వెదురు సాగుపై రైతులకు అవగాహన కల్పించి, వెదురు సాగు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరం లో జిల్లాలోని ఉమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, సీఈవోలు, జిల్లా సమాఖ్య సభ్యులు మరియు ఏపీఎం లతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు జరిగిన మిర్చి కొనుగోలు వివరాలను డైరెక్టర్ రజిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ పీసీల ద్వారా ఇప్పటివరకు సుమారు ఒక కోటి రూపాయల టర్నోవర్ చేశారని ఇంకా టర్నోవర్ పెంచాలని అధికారుల కు సూచించారు. గుండాల ములకలపల్లి మరియు చంద్రుగొండ మండలంలో వెదురు రైతులకు గుర్తింపు మరియు ఆన్లైన్ నందు డేటా ఎంట్రీ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో రైతులకు వెదురు సాగు వల్ల కలిగే లాభాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. సమీకృత వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించాలని, నాచురల్ ఫార్మింగ్ సీఆర్పీల పనితీరు పై ఈ సమావేశంలో చర్చించారు. మునగ సాగు మరియు మునగాకుల సేకరణ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.




ఈ సమావేశంలో ఎఫ్ పి సి కోఆర్డినేటర్ శ్రీనివాస్, టిపిఎం ఫార్మా వెంకయ్య మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెక్టర్-3 సింగరేణి హైస్కూల్లో సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతి మంజూరు.

- ధ్రువీకరణ పత్రం జారీ చేసిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్.
- సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవతో సింగరేణి పాఠశాలలో సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతి.
- ఈ ఏడాది నుంచి తరగతుల ప్రారంభం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 19,**సింగరేణి ప్రాంతంలో కార్మికుల పిల్లలకు సెంట్రల్ సిలబస్ తో కూడిన విద్యను అందించాలన్న ఉద్దేశంతో సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ తీసుకున్న ప్రత్యేక చొరవతో సత్ఫలితానిచ్చింది. రామగుండం–2 ఏరియాలో గల సింగరేణి హైస్కూల్ సెక్టర్–3 పాఠశాల లో సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతి మంజూరు అయింది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ శాఖ నుండి ఆ పాఠశాలకు అఫ్లికేషన్ ను మంజూరు చేస్తూ ఏప్రిల్ 19వ తేదీన సర్టిఫికెట్ జారీ అయింది. సింగరేణి విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలన్న ఉద్దేశంతో ఏడాది క్రితం సంస్థ ఛైర్మన్ శ్రీ ఎన్.బలరామ్ సీ.బీ.ఎస్.ఈ వారిని సంప్రదించారు.

సింగరేణి పాఠశాలలు అన్ని రకాల సౌకర్యాలతో, ల్యాబ్ లు, క్రీడ మైదానాలు విశాలమైన తరగతి గదులు వంటి వసతులతో ఉన్నాయని, తగిన అర్హతలు గల బోధనా సిబ్బంది కూడా ఉన్నందువల్ల కార్మికుల పిల్లలకు ఉన్నత స్థాయి విద్యను అందించేందుకు ఈ పాఠశాలల్లో సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతించాలని కోరారు. దీనిపై గత ఏడాది డిసెంబరు నెలలో

సీ.బీ.ఎస్.ఈ అధికారుల బృందం రామగుండం–2 ఏరియాలో గల సింగరేణి హైస్కూల్ ను గత ఏడాది డిసెంబర్ లో, ఈ ఏడాది ఫిబ్రవరిలో సందర్శించి అక్కడ గల వసతుల్ని పరిశీలించారు. సీ.బీ.ఎస్.ఈ బోధనకు ఈ పాఠశాల అనుకూలంగా ఉందని గుర్తించారు.

ఈ నేపథ్యంలో మంగళవారం నాడు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఈ పాఠశాలకు తమ అఫ్లియేషన్ (3630560) మంజూరు చేస్తూ సర్టిఫికేట్ ను జారీ చేసింది. 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు సీబీఎస్ఈ తరగతులకు అనుమతులు ఇచ్చింది. దీంతో ఈ విద్యాసంవత్సరం నుంచి ఇక్కడ సీ.బీ.ఎస్.ఈ విద్యాబోధన ప్రారంభం కానుంది. సీ.బీ.ఎస్.ఈ బోధనతో సింగరేణి పాఠశాలలకు పూర్వవైభవం చేకూరనున్నదని కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి కాలరీస్ అభివృద్ధి కోసమే కాకుండా ఈ ప్రాంతంలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు ఆయన ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలోనూ సీబీఎస్ఈ పాఠశాలను నెలకొల్పేందుకు చర్యలు తీసుకోనున్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు.

# చదువుల తల్లికి అండగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్.

- నిరుపేద విద్యార్థిని చదువు కోసం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా 22,000/- వేలు ఆర్థిక సహాయం.
- ఏజెన్సీలో మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం.
- ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 19,**అశ్వాపురం మండలం చింతిర్యాల గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని సెట్టి సింధు కి బాగా చదువుకోవాలన్న ఆకాంక్ష తపన ఉన్నా కూడా ఆర్థిక పరిస్థితి బాగోలేక చదువు కష్టంగా మారింది.

తల్లి దండ్రులు రోజు కూలి పనులకు వెళుతూ జీవనం సాగిస్తూ, ఆర్థికంగా ఇబ్బంది పడుతుండటంతో విద్యార్థి యొక్క చదువు కష్టంగా మారడంతో పేద విద్యార్థి చదువు కోసం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ను ఆశ్రయించగా ట్రస్టు సభ్యులు దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా నిరుపేద విద్యార్థిని బిఎస్సి నర్సింగ్ చదువు కోసం 22,000/– వేల రూపాయలు అందజేశారు.

ఈ సందర్భంగా ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న పేద విద్యార్థినికి నేనున్నానంటూ ముందుకు వచ్చి విద్యార్థిని చదువు కోసం ఆర్థిక సహాయం అందించిన ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. అలాగే విద్యార్థిని ఉద్దేశించి మాట్లాడుతూ ట్రస్టు నిర్వాహకులు అందిస్తున్న ఆర్థిక సహకారంతో ఇష్టంతో కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉండాలని కోరారు.

అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల. మురళి మాట్లాడుతూ పేద విద్యార్థినికి చదువుకోవాలని తపన ఆకాంక్ష ఉండి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పరిస్థితి మదర్




తెరిసా చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి ట్రస్ట్ సభ్యులు సహకారంతో పేద విద్యార్థినికి 22 వేల రూపాయలు %డీ.రాజ% నర్సింగ్ చదువు కోసం అందజేసి విద్యార్థిని భవిష్యత్తుకు భరోసనిచ్చామని తెలిపారు. పేద విద్యార్థిని చదువు కోసం అడగగానే స్పందించి ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన ట్రస్ట్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థిని బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. చదువుకు పేదరికం అడ్డు కాదని అన్నారు.ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యం కోసం నిరంతరం కృషి చేస్తే విజయం సొంతం అవుతుందని అన్నారు.ఈ పేద విద్యార్థి చదువు కోసం 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ ఎస్ మధు ప్రసాద్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు, సాయికుమార్, కోమటిరెడ్డి. చైతన్య , .జయరాం, .నాగరాజు బూరం నవీన్ , ఎడ్విన్ కిషోర్, మహమ్మద్. సింధూ , జాబిల్లి హాస్పిటల్ నిర్వాహకులు ఫణి , తదితరులు పాల్గొన్నారు..

# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో మరోసారి సత్తా చాటిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు......!





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 19,**శుక్రవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి మరోసారి సత్తా చాటారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన ఎండి సన తబస్సుమ్ ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 27851 ర్యాంక్ సాధించి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. అంతేకాకుండా మోతుకూరి శ్రీ తేజ 35828 ర్యాంకు సాధించి సత్తా చాటగా కవురు జాహ్నవి సైతం ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరి లో 44598 ర్యాంకులు సాధించి అగ్రగామిగా నిలిచారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆవరణలో జరిగిన అభినందన సభలో విద్యా సంస్థల డైరెక్టర్ మాగంటి శ్రీనివాస వర ప్రసాద్ బాబు కళాశాల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు మాట్లాడుతూ మొదటి దశ ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన మా విద్యార్థులు నేడు విడుదల చేసిన ఫలితాలను సైతం సత్తా చాటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అగ్రస్థానం లో నిలిచారని కొనియాడారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతో పాటు నిరంతర పరివేక్షణ వ్యక్తిగత శ్రద్ధతో ప్రతి సంవత్సరం జిల్లాలోనే అత్యుత్తమ ఫలితాలను లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు సాధిస్తున్నారని స్పష్టం చేశారు. ఈ ఫలితాలతో తమపై ఉన్న బాధ్యత మరింత పెరిగిందని భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలు సాధించి ఈ ప్రాంత విద్యార్థులకు అత్యుత్తమైన విద్యను అందించడమే లక్ష్యంగా పని చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది ఎండీ. బషీర్ తదితరులు పాల్గొనగా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలను అందించారు.

# టేకులపల్లి పల్లవి వైన్‌షాప్‌లో చోరీ

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, (వెంకటేష్)ఏప్రిల్ 19,**టేకులపల్లి మండల కేంద్రంలో గల పల్లవి వైన్ షాపులో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. వైన్‌షాప్ కిటికీ గ్లాసులు పగలగొట్టి, ఇనుప చువ్వలను తొలగించి దుండగులు మద్యం దుకాణంలోకి జొరపడ్డట్టు ఆనవాళ్లు ఉన్నాయి. దుకాణంలో మద్యం బాటిళ్లు, రూ.20 వేల నగదుతో పాటు సిసి కెమెరాల హార్డ్ డిస్క్ కూడా అపహరించుకు పోయినట్లు నిర్వాహకులు తెలిపారు. మద్యం దుకాణం యజమాని ఫిర్యాదు మేరకు టేకులపల్లి సీఐ తాటిపాముల సురేశ్, ఎస్ఐ రాజేందర్ వైన్‌షాపును పరిశీలించారు. క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు.



# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత...

- ఏఐసీసీ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 19,**భద్రాచలం నియోజకవర్గం భద్రాచలం పట్టణంలో, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర భద్రాచలం పట్టణం పాత మార్కెట్ మహాత్మ గాంధీ కూడలి నుండి అంబేద్కర్ కూడలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు పదయత్ర చేయడం జరిగింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు మరియు తెలంగాణ రాష్ట్ర పీసీసీ జనరల్ సెక్రెటరీ మరియు భద్రాచల నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీ ప్రమోద్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు అనంతరం వీరయ్య మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని సార్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులును అవకాశాల్లోనూ మానవత్వాన్ని కల్పించడానికి కులమాత ప్రాంత వర్మ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగ కల్పించిందని.

ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సమాజంలో అసాధ్యులే నెలకొల్పుతున్నాయని విభేదాలు సృష్టిస్తూ రాజకీయం మనగాడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయన్నారు ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనసులంతా ఒకటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేయాలన్నారు.

రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ అని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ యేనన్నారు అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాపు జై భీమ్ జై సమ్మిదాన కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహించాలన్నారు.

టీపీసీసీ సెక్రటరీ ప్రమోద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేపట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో...

# పాత పాల్వంచ ముస్లిం మైనారిటీ నాయకులు రహీం మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 19,**

పాత పాల్వంచకు చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు నవభారత్ కర్మాగారం మాజీ యూనియన్ నాయకులు షేక్ రహీం గుండె పోటుతో మరణించారు. శనివారం పాత పాల్వంచ లోని ఆయన స్వగృహంలో భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన కుమారులు షేక్ షామీన్ పాషా, షేక్ షకీల్ పాషా , లను కొత్వాల పరామర్శించి ఓదార్చారు

ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ ఖాజా మియా, షేక్ జానీ మియా, షేక్ రెహమాన్, షేక్ కరీం,షేక్ కరీం(కిరాణా),షేక్ ఇమామ్, సయ్యద్ యాకూబ్, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 19.**మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన గంగాధరి శ్రీనివాస్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయం కాగా శనివారం ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి అన్న వలిగొండలో రేణుక దేవి హాస్పటల్లో చికిత్స పొందుతున్న గంగదారి శ్రీనివాస్ ను పరామర్శించి 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయనకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. మండల పరిధిలో పేద ప్రజలకు అండగా నిలుస్తూ ఆర్థిక సాయం అందజేస్తున్న ఏజేఆర్ సేవల పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరకట్ట పునర్నాణం పనులు చేపట్టి లోతట్టు ప్రాంతాలను కాపాడాలి.....!

- ఎం బి నర్సారెడ్డి సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 19,కరకట్ట ఎత్తు వెడల్పు పెంచి లూయిజుల మరమ్మతులు చేపట్టి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ ముదిరాజ్ బజార్, రామాలయ పరిసర ప్రాంతాలను వరద ముప్పు నుండి కాపాడాలి అని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఐఎం ఇంటింటి సర్వేలో భాగంగా ముదిరాజ్ బజార్ రామాలయం ప్రాంతాలలో స్థానిక సంస్థల సర్వేను నిర్వహించారు ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు సిపిఐ ఎం బృందం దృష్టికి ముంపు సమస్యను తీసుకువస్తూ 20 22 సంవత్సరంలో వచ్చిన వరదలతో ఈ ప్రాంత ప్రజలు సర్వం కోల్పోయారని మళ్లీ వర్షాకాలం రాబోయేలోపే కరకట్ట పనులు పూర్తి చేయాలని విన్నపించారు ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఉద్దేశించి నర్సారెడ్డి మాట్లాడుతూ ముంపు సమస్య పరిష్కారం కోసం సిపిఐఎం ఆధ్వర్యంలో పాదయాత్ర సైతం చేసామని గుర్తు చేశారు. ఓ పక్క దంపింగ్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే జూలై ఆగస్టు సెప్టెంబర్ మూడు నెలల పాటు వరదలతో ఈ ప్రాంతం అతలాకుతలమవుతుందని నర్సారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దక్షిణయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం రామాలయ పరిషత్ ప్రాంతాలు గోదారి లో జల సమాధి అవుతుంటే పాలకులు నిమ్మకు నీరెక్కినట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ సంవత్సరం అధిక వర్షపాత నమోదయ్య అవకాశం ఉందని వాతావరణ అధికారులు హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు వెంటనే మేల్కొని కరకట్ట పూననిర్మాణ పనులు చేపట్టాలని లేనియెడల సీపీఐఎం ఆధ్వర్యంలో మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కమిటీ సభ్యులు చుక్క మాధవరావు ధనకొండ రాఘవయ్య శాఖ కార్యదర్శి ధనలక్ష్మి ఆది హైమావతి తదితరులు పాల్గొన్నారు

## 3 నెలల్లో రైతు బజార్ నిర్మాణం పూర్తి

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

- రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో రైతు బజార్ నిర్మాణానికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదనపు సదుపాయ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



సి కె న్యూస్ ప్రతినిధి:రఘునాథ పాలెం మండలంలో కూరగాయలు పండించుకునే రైతులకు లాభం చేకూర్చేలా మూడు నెలల్లో రైతు బజార్ నిర్మాణం పూర్తి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

శనివారం రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సింజెంటా కంపెనీ కార్పోరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) క్రింద నిర్మిస్తున్న రైతు బజార్ పనులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అదనపు సదుపాయాల కల్పన పనులకు శనివారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రైతుల ప్రోత్సాహంతో సింజెంటా కంపెనీ అంతర్జాతీయ కంపెనీగా ఎదిగిందని, కార్పోరేట్ సామాజిక బాధ్యత క్రింద రైతులకు అవసరమైన పనులు చేసేందుకు ముందుకు వచ్చారని మంత్రి తెలిపారు. రఘునాథపాలెం మండలంలో పేద, గిరిజన రైతులు కూరగాయలు పండించుకుని అమ్ముకుంటున్నారని, వారికోసం చిన్న రైతు బజార్ ఏర్పాటు చేస్తే రైతులకు, వినియోగదారులకు లాభం జరుగుతుందని అన్నారు. 3 నెలల్లో రైతు బజార్ నిర్మాణ పనులు పూర్తి చేస్తారని వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని మంత్రి తెలిపారు.

మండలంలో వేరే ప్రాంతాలలో పండించే రైతులు కూడా అవసరమైతే కూరగాయలు చెడిపోకుండా, ఖమ్మంకు తరలించేలా అదనపు వసతులు కల్పిస్తామని అన్నారు. ఖమ్మం నుండి తాజా కూరగాయలు మంచుకొండ రైతుబజార్ కు వచ్చి కొనుక్కునేలా పేరు తెచ్చుకోవాలని తెలిపారు. మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

అంతకుముందు మంచుకొండ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన అదనపు సదుపాయ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షల కొరకు ఈ నెల 21 నుండి హాల్ టికెట్స్ జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ

సి కె న్యూస్ ప్రతినిధి:తెలంగాణ మోడల్ స్కూల్ 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు జరుగు ప్రవేశ పరీక్షల కొరకు విద్యార్థులు ఈ నెల 21 నుండి http://telanganams.cgg.gov.in వెబ్సైట్ నుండి హాల్ టికెట్స్ పొందవచ్చని జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ నెల 27 న (ఆదివారం)నాడు 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, 7వ, 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు తెలంగాణా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు నిర్వహించబడతాయని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నూతన సబ్ సెంటర్ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే

- నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు నిరంతర కృషి.
- మంజూరైన ప్రతి పైసాను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నాం
- నూతన భవనాల నిర్వహణను అధికారులు పర్యవేక్షించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని
- రూ.72 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 19నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు, వసతుల ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తున్నానని, ప్రభుత్వం మంజూరు చేస్తున్న ప్రతిపైసా దుర్వినియోగం కాకుండా నిత్యం పర్యవేక్షింస్తూ ప్రజలకోసం వెచ్చిస్తున్నామని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగులో రూ.16లక్షల నిధులతో నిర్మించిన షబ్ సెంటర్ భవనానికి, చుంచుపల్లి మండలంలోని రామాంజనేయ కాలనిలో రూ.20లక్షల వ్యయంతో, వెంకటేశ్వర కాలనీలో రూ.20లక్షల వ్యయంతో, విద్యానగర్ కాలనీలో రూ.16లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలను శుక్రవారం కూనంనేని ప్రారంభించి ప్రజా సేవకు అంకితం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల పరిధిలో ఐటిడిఏ నిధులతో నాలుగు వ్దావనాలు నిర్మాణం పూర్తి చేసుకున్నాయని తెలిపారు. ఇప్పటికి నియోజకవర్గ పరిధిలో వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో రోడ్లు, డ్రైన్లు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేశామన్నారు. ప్రజలకు నిత్యావసరాలైన త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలపై ప్రేత్యేక ద్రుష్టి సారించామన్నారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తుసుకున్నామన్నారు. ఎమ్మెల్యే నిధులతో నియోజకవర్గంలో 14 సంఘాల భవనాలు, 7 బస్సు సెల్టర్లు, విద్యుత్ స్తంబాలు, ప్రభుత్వ భవనాలు, విద్యాలయాల అభివృద్ధి, రహదార్లు, డ్రైన్లు నిర్మించనున్నామని, వీటికోసం రూ.10కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలో వీటికి మంజూరు లభిస్తుందని తెలిపారు. గ్రామీణ, పట్టాన ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తీర్చేందుకు సిద్ధంగా ఉన్నానని, సమస్యలు లేని నియోజకవర్గాన్ని నిర్మించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నాని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్, తహశీల్దార్లు కెవిఆర్కె ప్రసాద్, కృష్ణ, ఎంపిడివోలు హాంకుబాబు, శుభాషిణి, ఐటిడిఏ అధికారులు శ్రీకాంత్, మధుకర్, శాఖల అధికారులు శివాలాల్, శివకృష్ణ, వెంకటస్వామి, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, లగడపాటి రమేష్, పొలమూరి శ్రీనివాస్, నూనావత్ గోవిందు, లింగయ్య, అజయ్, యాంద్ర మహేష్, నగేష్, పూనెం శ్రీను, గౌస్,నాని, వెంకటేష్, హరీష్, రమణ, జక్రయ్య, వీరయ్య, చంద్రయ్య, శ్రీనివాసరెడ్డి, కొల్లి నాగేశ్వరరావు, ఆకుల వెంకటేశ్వర్లు, పూర్ణ, పున్నమ్మ,విద్యానగర్ సబ్ సెంటర్ వి . సుష్మ ఎం ఎల్ హెచ్ పి ,భాగ్యలక్ష్మి ఏఎన్ఎం ,రాంబాయి ఏఎన్ఎం, అలివేణి శ్రీమతి ఆశ వర్కర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సన్న బియ్యం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- 500 రూపాయల బోనస్ తో పెరిగిన సన్న బియ్యం సాగు
- సన్న బియ్యం పంపిణీతో రేషన్ బియ్యం రీసైక్లింగ్ కు అడ్డుకట్ట
- రఘునాథపాలెం మండలంలో సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన చేసిన మంత్రి తుమ్మల



సి కె న్యూస్ ప్రతినిధి:దేశంలో పేదలకు సన్న బియ్యం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా శనివారం రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో లబ్ధిదారుడు గుడిబండ్ల రాజారావు ఇంటిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పోలీసు కమీషనర్ సునీల్ దత్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కూలీ చేసుకునే కుటుంబం నేడు సంతోషంతో సన్న బియ్యం భోజనం చేస్తున్నారని అన్నారు. గతంలో ప్రభుత్వాలు రేషన్ కార్డుల ద్వారా అందించే దొడ్డు బియ్యం బయట మార్కెట్ లో 10 రూపాయలకు అమ్ముకొని, కూలీ చేసిన డబ్బులతో సన్న బియ్యం కొనుక్కోవాల్సి వచ్చేదని తెలిపారని, ప్రస్తుతం ప్రతి సభ్యునికి ప్రభుత్వం అందించే సన్న బియ్యంతో సంతోషంగా భోజనం చేస్తున్నారని మంత్రి అన్నారు.

సన్న బియ్యం పంపిణీ ద్వారా రైతులకు కూడా లాభం జరగాలని ప్రభుత్వం క్వింటాల్ సన్న ధాన్యంపై మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ చెల్లించి రైతుల నుంచి కొనుగోలు చేసిందని అన్నారు. గతంలో దిగుబడి అధికంగా వస్తుందని రైతులంతా దొడ్డు బియ్యం మాత్రమే సాగు చేసేవారని, నేడు ప్రభుత్వం అందిస్తున్న బోనస్ కారణంగా 20 శాతం ఉన్న సన్న వడ్ల సాగు ఇప్పుడు 80 శాతం వరకు పండిస్తున్నారని అన్నారు.

పేదలు కూడా ధనవంతులు లాగా సన్న బియ్యం తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, సన్న బియ్యం పంపిణితో రీసైక్లింగ్ కు అడ్డుకట్ట వేశామని అన్నారు.

సన్న బియ్యం పంపిణీ అర్హులకు మాత్రమే అందాలని ఎక్కడా పక్క దారి పట్టకుండా అధికారులు జాగ్రత్త వహించాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని పేదలు సక్రమంగా వాడుకోవాలని మంత్రి కోరారు.

అంతకుముందు రఘునాథపాలెం మండలం బూడిదంపాడు -పుటాని తండా జెడ్పి రోడ్డు నుంచి వాంకుడో త్ తండా రోడ్డు వరకు 2 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి రోడ్డు నిర్మాణం, బూడిదంపాడు ఎస్సీ కాలనీ నందు 80 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం, ఆర్ అండ్ బి రోడ్డు నుండి బూడిదంపాడు గ్రామం వరకు రూ. 150 లక్షల అంచనాలతో నిర్మించనున్న అప్రోచ్ రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హలో ఉద్యమకారుడా చలో సికింద్రాబాద్

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు : జోగు అంజన్న పిలుపు



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 19.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ సోమవారం రోజు జరుగు తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ సమావేశం సికింద్రాబాద్ లోని సీతాఫల్ మండి జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ లో ఈనెల 21న ప్లీనరీ సమావేశం నిర్వహించబడును. తెలంగాణ ఉద్యమకారులు కళాకారులు ఆధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న తెలంగాణ ఉద్యమకారులకు కళాకారులకుఅభిమానులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారులకు ఉద్యమ కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని ఈ నెల 21న తెలంగాణ ఉద్యమకారుల ఫ్రోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించు ప్లీనరీ సమావేశమునకు అధిక సంఖ్యలో హాజరై తెలంగాణ ప్రభుత్వం మేనిఫెస్టోలో చేర్చిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు కళాకారులకు ఇచ్చిన పళ్ళు హామీలను జూన్ రెండో తేదీలోగా అమలు చేయాలని ఉద్దేశంతో ఈ ప్లీనరీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ ప్లీనరీ సమావేశం కు 33 జిల్లాలలో ఉద్యమకారులు కళాకారులు పాల్గొని విజయవంతం చేసి తెలంగాణ ఉద్యమకారులు కళాకారులు ఫోరం ఐక్యతను చాటాలని వారు కోరారు.

# లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షించిన మంత్రులు ఉత్తమ్ కుమార్, ధనసరి అనసూయ (సీతక్క)

సి కె న్యూస్ ప్రతినిధి:నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా చేపట్టాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఎం. ఉత్తమ్ కుమార్ రెడ్డి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) లు అన్నారు. శనివారం మంత్రులు, యాసంగి ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సారి యాసంగిలో దేశంలోనే అత్యధికంగా రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం సాగు అయ్యిందని అన్నారు. 54.89 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా, 137.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని వివరించారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 8329 కొనుగోలు కేంద్రాల ద్వారా 70.13 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ధాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ దాహార్తి సమస్య ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి కోటి రూపాయల నిధులను కేటాయించిందని, ఎక్కడైనా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడితే తక్షణమే మరమ్మతు పనులు జరిపించాలని మంత్రి తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఇ. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 1.85 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, 73 వేల దొడ్డు రకం ధాన్యం, మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణ లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 1317 మంది రైతుల నుండి రూ. 24.66 కోట్ల విలువ గల 10628.760 మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణ చేసినట్లు అదనపు కలెక్టర్ అన్నారు. ఇందులో 8,900 మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం కాగా, మిగతాది దొడ్డు రకం ధాన్యమని అన్నారు. మే నెల చివరి వారం నాటికి లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేసేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

జిల్లాలో అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉన్నట్లు, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచామని, ప్యాడీ క్లీనర్లు, టార్పలిన్లు, తూకం యంత్రాలు సరిపడా ఉన్నాయని అన్నారు. ప్రతి కేంద్రంలోనూ సన్న ధాన్యం నిర్ధారణకు గ్రెయిన్ క్యాలీపర్లు వినియోగిస్తున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యత ప్రమాణాలను పరిశీలించి కొనుగోలు చేస్తున్నామని, ధాన్యం తూకం పూర్తి కాగానే సమగ్ర వివరాలతో రైతులకు రసీదులు అందిస్తున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు.

రైస్ మిల్లుల వద్ద, కొనుగోలు కేంద్రాలలో ఎక్కడ కూడా ధాన్యం తూకంలో తరుగు పేరిట కోతలు అమలు చేయకుండా పక్కాగా పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి నిర్ధారిత రైస్ మిల్లులకు వెంటవెంటనే ధాన్యం తరలించేలా సరిపడా సంఖ్యలో లారీలను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. మిల్లుల వద్ద కూడా ధాన్యం దిగుమతిలో జాప్యానికి తావులేకుండా చర్యలు తీసుకున్నామని అదనపు కలెక్టర్ వివరించారు. ధాన్యం విక్రయించిన రైతులకు నిర్ణీత గడువులోపు బిల్లుల చెల్లింపులు జరిగేలా ఎప్పటికప్పుడు టాబ్ ఎంట్రీలు చేయిస్తున్నామని తెలిపారు.

వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా సమస్యాత్మక ప్రాంతాలలో త్రాగునీటి సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖాధికారి పుల్లయ్య, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఎస్ఇ జి. శేఖర్ రెడ్డి, ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్య కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి..

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- కూసుమంచి మండలం పాలేరు ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చెందిన అదనపు కలెక్టర్



**సి కె న్యూస్ ప్రతినిధి:** జిల్లాలో ధాన్య కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ కూసుమంచి మండలం లోని పాలేరు లో ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాలు, ట్యాబ్ ఎంట్రీ, రైతులకు డబ్బు చెల్లింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం వచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలు పరిశీలించాలని, కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ ఎంట్రీ చేసి, సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు.

కొనుగోలు కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆటోమేటిక్ ప్యాడీ క్లినర్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పనితీరును అధికారులు, రైతులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాల కల్పన చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు.

అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి

- భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ రాజేశ్వరి
- భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
- నేలకొండపల్లి మండలం మంగాపురం తాండ, నేలకొండపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను తనిఖీ చేసిన భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్



**సి కె న్యూస్ ప్రతినిధి:** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. శనివారం నేలకొండపల్లి మండలం మంగాపురం తాండ, నేలకొండపల్లి గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను నియోజకవర్గ ఇంచార్జ్ అధికారిణి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ అధికారిణి మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.

హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు

హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జ్ అధికారిణి అన్నారు.

మంగాపురం తండా గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 223, నేలకొండపల్లి గ్రామానికి సంబంధించి 52 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం...

- జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ
- హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు నూతన భూ భారతి చట్టంలో చక్కని అవకాశం
- కూసుమంచి, తిరుమలాయపాలెం మండల కేంద్రాల్లో తెలంగాణ భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సును నిర్వహించిన ఇంచార్జ్ కలెక్టర్




**సి కె న్యూస్ ప్రతినిధి:** భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.

శనివారం ఇంచార్జ్ కలెక్టర్, కూసుమంచి మండలం పాలేరులోని పి.వి.ఆర్. కళ్యాణ మండపం, తిరుమలాయపాలెం మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టంపై అవగాహన సదస్సును ఖమ్మం ఆర్డీవో నరసింహారావు తో కలిసి నిర్వహించారు.

ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్ట అమలుకు పైలెట్ ప్రాజెక్టు క్రింద రాష్ట్రంలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేయడం హర్షనీయమని అన్నారు. భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై జిల్లాలో అవగాహన సదస్సులను నిర్వహించుకుంటున్నట్లు అన్నారు. గత ధరణిలో లేని అనేక వెసులుబాటులను నూతన చట్టం భూ భారతిలో పొందుపరచడం జరిగిందని తెలిపారు.

భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఇంచార్జ్ కలెక్టర్ వివరిస్తూ, భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదా బైనామాలకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం, భూములకు సంబంధించి అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు.

పాత పోర్టల్ ధరణి నుండి క్రొత్త పోర్టల్ భూ భారతికి షిఫ్ట్ అవుతున్నందున లోటుపాట్లు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్ళడానికి పైలట్ స్టడీకి రాష్ట్రంలో 4 మండలాలు ప్రభుత్వం ఎంపిక చేసిందని, అందులో మన జిల్లాలో నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేశారని, ఇది రాష్ట్రం తరపున పెద్ద బాధ్యతని, అందరం కలిసి నెరవేర్చాలని అన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో చట్టంపై అవగాహన కార్యక్రమాలకు కార్యాచరణ చేశామన్నారు.

కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నరసింహరావు భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశానికి సంబంధించి భూ భారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు.

భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టత వస్తుందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేని వారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్ లో అందరికి అందుబాటులో వుంటాయన్నారు. ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేయాలని, తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేశ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, కూసుమంచి, తిరుమలాయపాలెం ఇంచార్జ్ తహసీల్దార్లు కరుణశ్రీ, సుధీర్ ఎంపిడివోలు వేణుగోపాల్ రెడ్డి, సిలార్ సాహెబ్, మండల వ్యవసాయ అధికారిణి రాధ, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వైద్యాన్ని పరిహాసం చేసిన ప్రబుద్ధులకు

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షాక్..

- రాష్ట్ర వ్యాప్తంగా 28 హాస్పిటల్స్ శాశ్వతంగా మూసివేత
- ఖమ్మంలో 10 ప్రయివేటు హాస్పిటల్స్ సీజ్
- అయా హాస్పిటల్స్ యాజామాన్యాలను అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం..?
- మళ్లీ ఆసుపత్రులు స్థాపించకుండా ఉండేలా అక్రమార్కులపై నిఘా ఉంచాలని ప్రభుత్వానికి పలువురి సూచన



**సి కె న్యూస్ ప్రతినిధి:** తప్పుడు మార్గంలో... వైద్యం చేయకుండా చేసినట్టుగా దొంగ బిల్లులు సృష్టించి... నాటకాలు ఆడి... ఏకంగా సీఎం రిలీఫ్ ఫండ్ కాజేయాలని చూసిన కేటుగాళ్లపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొరఢా ఝుళిపించింది. అక్రమాలకు పాల్పడిన యాజమాన్యాలకు చెందిన హాస్పిటళ్లు మూసివేస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో... ఖమ్మం డిఎం అండ్ హెచ్ ఓ కళావతి బాయి ఈ మేరకు ఖమ్మం కు చెందిన పది హాస్పటలను సీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో అక్రమాలకు పాల్పడ్డారని అభియోగాలు ఎదుర్కొంటూ తాము పత్తి గింజలమని చెప్పుకుంటూ పబ్బం గడిపిన వారి బండారం తేటతెల్లమైంది. కెరటం న్యూస్ తాజా సమాచారం ప్రకారం ఖమ్మం జిల్లాలో పది హాస్పిటల్స్ సిఎంఆర్ ఎఫ్ నిధులు కాజేసిన హాస్పిటల్స్ యాజమాన్యాలను అరెస్టు చేసేందుకు కూడా రంగం సిద్ధమైనట్టు విశ్వసనీయ సమాచారం.

ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి అడ్డంగా బుక్కయిన పది హాస్పిటల్స్ వివరాలు...

చికిత్సలు చేయించుకోకుండానే నకిలీ బిల్లులు సృష్టించి ముఖ్యమంత్రి సహాయని నిధి నుండి నిధులను కాజేసిన వ్యవహారంలో జిల్లాలోని 10 ఆసుపత్రులపై విజిలెన్స్ విభాగం మరియు వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర అధికారుల బృందం చేసిన తనిఖీలు ఆధారంగా హెల్త్ డైరెక్టర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి నుండి ఆ పది ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ వెంటనే రద్దుచేసి మూసివేయాలని వచ్చిన ఆదేశాల మేరకు దిగివ తెలిపిన ఆ పది ఆసుపత్రులకు 1) శ్రీ వినాయక హాస్పిటల్ 2) శ్రీ కర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 3) సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 4) వైష్ణవి హాస్పిటల్ 5) సుజాత హాస్పిటల్ 6) ఆరెంజ్ హాస్పిటల్ 7) న్యూ అమృత హాస్పిటల్ 8) మేఘ శ్రీ హాస్పిట్లల్ట్ 9) డాక్టర్ జే.ఆర్. ప్రసాద్ హాస్పిటల్ 10) గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లకు ఉత్తర్వులు జారీ చేసినట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఉన్నతాధికారులు శనివారం మీడియాకు తెలిపారు.

ప్రతిష్టాత్మకమైన ఐఎంఏకు తలవంపులు తెచ్చిన మాయగాళ్ళు

తెలంగాణ రాష్ట్రంతో పాటు ఉమ్మడి ఏపీ లోనే ఖమ్మం జిల్లా ఐఎంఎ కు ఒక ప్రతిష్టాత్మమైన, నిజాయితీ కలిగిన వ్యవస్థగా మంచి పేరు ఉంది. ఆధునిక ప్రయివేటు వైద్య రంగంలో హైదరాబాద్ తరువాత ఖమ్మం పేరు ప్రముఖంగా ఉంది. ఎన్నో ఉద్యమాలకు ఎన్నో చారిత్రక పోరాటాలకు సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి కూడా కేంద్ర బిందువుగా ఉన్న ఖమ్మం జిల్లా కు తల వంపులు తెచ్చేలా వ్యవహరించి చెయ్యని వైద్యానికి చేసినట్టుగా ప్రభుత్వాన్ని, ప్రభుత్వ పెద్దలను మోసం చేసి అడ్డంగా దొరికిపోయిన ఖమ్మంకు చెందిన వివిధ ప్రైవేట్ ఆస్పత్రులు తమ తప్పుడు విధానాలతో మచ్చ తెచ్చారని జిల్లాలో తీవ్రమైన చర్చానియాంశంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా 28 హాస్పిటల్స్ సీజ్ చేయగా అందులో 10 ఖమ్మం నగరానికి చెందినవి ఉండటం విశేషం. ఇక్కడ కొందరు వైద్యం ముసుగులో జరుగుతున్న అక్రమ వైద్యానికి నిలువెత్తు నిదర్శనమని చర్చ జరుగుతోంది. కెరటం న్యూస్ కు అందిన తాజా సమాచారం మేరకు ప్రస్తుతం ఆరోపణలు ఎదుర్కొని ప్రభుత్వానికి అడ్డంగా దొరికిన మాయగాళ్లు మరో పేరుతో కొత్త ఆసుపత్రులు నిర్మించి సరికొత్తగా వ్యవస్థలు నిర్మాణం చేసే అవకాశాలను ప్రభుత్వం పసిగట్టాలని ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖులు హెచ్చరిస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి వారికి హాస్పిటల్స్ ప్రారంభించే అవకాశాలను పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

## అడవి పందిని డీ కొన్నీ చికిత్స పొందుతూ యువకుడు మృతి



**ఏప్రిల్ 19 ( సీ కే న్యూస్) చేగుంట :** గురువారం తేదీ 17. 4. 2025 నాడు బోంది భాను వయస్సు 18 సంవత్సరాలు, తండ్రి వెంకటి , మరియు తుమ్మల కనకరాజు, వయస్సు 27, సంవత్సరాలు తండ్రి సుదర్శన్, నివాసము కొండాపూర్ గ్రామము, గురువారం తెల్లవారుజామున, తుమ్మల కనకరాజు, పల్సర్ బైక్ పై,

రాజ్ పల్లి నుండి కొండాపూర్ గ్రామానికి వస్తుండగా పొలంపల్లి పడవిప్రాంతం కగా పోలంపల్లి బస్టాండ్ సమీపంలో తెల్లవారుజామున మూడున్నర గంటల సమయంలో అడవి పంది రోడ్డుపైకి రాగా మోటార్ సైకిల్ అడవి పందిని ఢీకొని అదుపుతప్పి బైక్ పైఉన్న ఇద్దరు యువకులు రోడ్డుపైన పడ్డారు బొంది భానుకు తలకు రెండు త్రీవగాయాలు కాగా గాంధీ ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ శనివారం ఉదయం 4 గంటల సమయంలో మరణించినాడు మృతుడి అక్క కుమారి బొంది భవాని ఫిర్యాదు మేరకు, చేగుంట సబ్ ఇన్స్పెక్టర్ జి చైతన్యకుమార్ రెడ్డి, ఆఫ్ పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు,

# జెకే ఓసి నిర్వాసితుల జియం కార్యాలయం ముందు ధర్నా

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,( వెంకటేష్)ఏప్రిల్ 19,** ఇల్లందు పట్టణంలో జేకే ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా ఆనాడు ప్యాకేజీ అందక నష్టపోయిన నిర్వాసితులకు సింగరేణి యాజమాన్యం నిర్వాసితులలో కొంతమందికి జేకే క్వార్టర్స్ లో నివాసం కొరకు ఇచ్చిన క్వార్టర్స్ ను ఖాళీ చేయించి కూల్చడానికి చేస్తున్న ప్రయత్నలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు సింగరేణి జియం కార్యాలయం శనివారం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జియంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి మాట్లాడుతూ.. జెకే ఓసి విస్తరణలో నష్టపోయిన వారికీ ఎటువంటి ఆధారం చూపించకుండా ఇచ్చిన క్వార్టర్స్ నుండి బలవంతంగా పంపించి వేయాలని సింగరేణి అధికారులు చూస్తున్నారని అన్నారు. ఆనాటి ఆర్డీఓనే స్వయంగా ఇచ్చిన స్థలలు కేటాయించిన పట్టాలను చెల్లవని, ఇవి తాము ఇచ్చిన పట్టాలు కావని, నకిలీ పట్టాలు అని అధికారులు అనడం హాస్యాస్పదం ఉందని అన్నారు. పట్టాలు ఇచ్చిన అధికారులే నకిలీ పట్టాలు అనడం పలు అనుమానాలకు దారి తీస్తుందని అన్నారు. నిర్వసితులు కొద్దీ మంది మాత్రమే ఉన్నారనే ఆలోచనతో అధికారులు పట్టించుకోకుండా భయపెట్టి, బెదిరించి బయటకు పంపాలని చూస్తున్నారని నిర్వసితులందరికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిర్వాసితులకు ప్రత్యన్మయం చూపిన తర్వాతనే ఖాళీ చేయించాలని లేని పక్షంలో ఉద్యమలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్యాకేజీ విషయం లో అనేక అవకతవకలు జరిగాయని ఈ విషయంను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. నిర్వసితులందరికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎ నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, వజ్జ సురేష్




మరియు జేకే ఓసి నిర్వసితులు అశోక్ పాసి, సరస్వతి పాసి, లలిత, చంద్రకళ, సుభద్ర, పార్వతి పాసి, కిషోర్, బాబూలాల్ పాసి, అనిల్, కుమారస్వామి, ఎల్లమ్మ, నర్సయ్య, లావణ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా

ఏప్రిల్ 19 ( సీ కే న్యూస్) చేగుంట : దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు చేగుంట మండలలో కాంగ్రెస్ పార్టీ, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహింస్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తూప్రాన్ టోల్ ప్లాజా నుండి వందల సంఖ్యలో కార్లలో చేగుంట బస్టాండ్ వద్దనుండి, అనంతరం ర్యాలీగా గాంధీ చౌరస్తా వరకు వెళ్లారు, జై కాంగ్రెస్, జై చెరుకు శ్రీనివాస్ రెడ్డి, జై శ్రీనన్న, నినాదాలు చేస్తూ, గాంధీ చౌరస్తా వద్ద చెరుకు శ్రీనివాస్ రెడ్డికి క్రేన్ సాయంతో భారీ గజమాలతో సన్మానం చేశారు, మరియు కేక్ కట్ చేసిన అభిమానులు, మరోసారి కాంగ్రెస్ నిదానాలతో నాయకులు కార్యకర్తలు ఒకరికి ఒకరు కేకును తినిపించుకోవడం జరిగింది, జన్మదిన వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ, మండల మాజీ ఎంపీపీ మండల అధ్యక్షులు మండల కమిటీ, పిఏసిఎస్ చైర్మన్లు వివిధ గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు,





# దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశానికి హాజరైన నాయకులు.



ఎల్ హెచ్ పి ఎస్. జనరల్ బాడీ సమావేశానికి తరలి వెళ్లిన ఖమ్మం జిల్లా నాయకులు..

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్రస్థాయి జనరల్ బాడీ సమావేశానికి లంబాడీ హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు. ధర్మసోత్ దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో ఎల్ హెచ్ పి ఎస్ జనరల్ బాడీ సమావేశానికి ఖమ్మం జిల్లా కమిటీ మహబూబ్ నగర్ తరలి వెళ్ళడం జరిగింది.

జాతీయ అధ్యక్షులు. ఒడిత్య.దాసు రామ్ నాయక్..రాష్ట్ర అధ్యక్షులు.గుగులోతు.రాజేష్ నాయక్. ఆధ్వర్యంలో.మహబూబ్ నగర్. జిల్లా.బాలనగర్ మండలం. పెద్దయిపల్లి గ్రామపంచాయతీ నందు. రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి. ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు.ఎల్ హెచ్ పి ఎస్. రాష్ట్ర ఉపాధ్యక్షులు. బానోత్. బద్రు నాయక్. రాష్ట్ర కార్యదర్శి. గుగులోత్ కృష్ణ నాయక్. ఖమ్మం జిల్లా అధ్యక్షులు. ధర్మసోత్. దశరథ్ నాయక్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి. గూగులోత్. కుశ నాయక్. జిల్లా నాయకులు. బానోత్. నందు నాయక్.నారీ అణ్ణల ఆశయ సాధన సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు.భూక్య ఉపేంద్రబ్బాయి. త్రివేణి భాయి. భవాని భాయి సరోజినీ బాయి. లక్ష్మీ లలితా బాయి. ప్రమీల. జిల్లా నాయకులు బానోత్. నందు నాయక్. రవి ప్రసాద్. ఈ సమావేశానికి హాజరైనారు.

# ఛలో హైదరాబాద్ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ప్లీనరీ ని విజయవంతం చేయండి.

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (%ఖఖీ%) రాష్ట్ర అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు, ఏప్రిల్ 21 రోజున సికింద్రాబాద్ లో సీతాఫల్మండి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో ప్లీనరీ సమావేశం జరగబోతుంది. ఈ ప్లీనరీ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీ లో భాగంగా 250 గజాల స్థలాన్ని ,

25 వెయ్యిల పెన్షన్ సౌకర్యాన్ని మరియు ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల రూపాయలు వెంటనే అమలు చేయాలని కోరుతున్నాం అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్

డా. కె.వి కృష్ణారావు మరియు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్యలు డిమాండ్ చేసారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న తొలిదశ ,మలిదశ ఉద్యమకారులు అందరు మరియు శ్రేయోభిలాషులు అందరు పెద్దఎత్తున సికింద్రాబాద్ లో సీతాఫల్మండి ఫంక్షన్ హాల్ లో జరిగే ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ తెలంగాణ ఉద్యమ కారులు రవిచంద్ర చౌహాన్, పెళ్ళూరి విజయ్ కుమార్,రెడ్డే బోయిన వరలక్ష్మి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు , రాచమల్ల ఉమా యాదవ్ రాష్ట్ర కార్య దర్శి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం, కామని అనంతలక్ష్మి, స్వరూప, ధనలక్ష్మి, జయ, పద్మ, మేరీ, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కాలంతో కలంతో అక్షర పోరాటం చేసిన కవి శిఖరం మహాకవి డాక్టర్ అద్దేపల్లి

● ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ నల్లా నరసింహామూర్తి

అమలాపురం సికె న్యూస్ ప్రతినిధి :కవిత్వమే ఊపిరిగా జీవితంలోనూ కవిత్వంలో నూ నిజాయితీగా నిలబడి నిత్య చైతన్యంతో రుగ్మతల చీకటి సమాజంలో అక్షరాలతో వెలుతురు కిరణాలతో ప్రభంజనం సృష్టించిన సంచార అక్షర యోధుడు, మహాకవి డాక్టర్ అద్దేపల్లి రామ మోహన్ రావు అని ప్రముఖ సాహితీవేత్త, సీనియర్ తెలుగు లెక్చరర్, శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు , ఉభయ తెలుగు రాష్ట్రాల తెలుగు అధ్యాపకుల సంఘం గౌరవ ఉపాధ్యక్షులు డాక్టర్ నల్లా నరసింహామూర్తి అన్నారు అమలాపురంలో డాబా గార్డెన్స్ లో శనివారం అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక జిల్లా శాఖ, కోనసీమ రచయితలసంఘం, నానీల వేదిక ఆధ్వర్యంలో జరిగిన సాహిత్య సభలో నరసింహామూర్తి డాక్టర్ అద్దేపల్లి కవిత్వం.. భావ చైతన్యం.. ప్రపంచీకరణ అనే అంశంపై ప్రసంగించారు. నల్లా మాట్లాడుతూ అక్షరాల గుండెతో కలంతో కాలంతో పోరాడిన కాలం యోధుడు ధీరుడు అద్దేపల్లి అని అన్నారు .అద్దేపల్లి కవి మాత్రమే కాకుండా గొప్ప విమర్శకుడు అని 1968లో మహాకవి శ్రీ శ్రీ కవితా ప్రస్థానం ఆయన రచించిన తొలి విమర్శనా గ్రంధం అని ఆయన అన్నారు. శ్రీ శ్రీ మహాప్రస్థానంపై వెలువడిన తొలి విమర్శనా గ్రంధం కూడా ఇదేనని నల్లా అన్నారు. గోదావరినా ప్రతిబింబం, పొగ చూరిన ఆకాశం, మెరుపు పువ్వు, కాలం మీద సంతకం పొగచూ రిన ఆకాశం ఆకుపచ్చని సజీవసముద్రం నానేల, కాలం మీద సంతకం , వంటి కవితా సంపుటాలు,అల్లూరి సీతారామరాజు వంటి వచనకావ్యాలు రాశారని, ఆయన ప్రతిభకు నిదర్శనాలని అన్నారు. ఎందరో యువకవులను ప్రోత్సహిస్తూ వేలాది సమీక్షలు పీఠికలు రచించి కవులను ఆదరించాలని అన్నారు. విమర్శ వేదిక, కుందుర్తి కవితా వైభవం ,మహాకవి జాషువా కవితా సమీక్ష ,వంటివని ఆయన విమర్శనా గ్రంథాలని నల్లా అన్నారు. అభ్యుదయ విప్లవ కవిత్వాల సిద్ధాంతాలు శిల్పరీతులు అనే విషయంపై సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించి పిహెచ్ డి పట్టా పొందారని నరసింహామూర్తి అన్నారు నిజానికి అద్ధేపల్లితన కవిత్వం లో వస్తువుకే పెద్దపేట వేశారని, అలాగే ఆ వస్తువుని అనుభూతితో రంగరించడం ద్వారా భావాన్ని శక్తివంతం చేస్తూ ఉంటారన్నారు. అనుభూతి ఆవేశంలో కలిపి తార స్థాయికి వెళ్లడం అద్దేపల్లి "గోదావరి నా ప్రతిబింబం" కవితా సంపుటి లో కనిస్తుందని డాక్టర్ నరసింహామూర్తి అన్నారు.సభకు



కోనసీమ రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ బి వి వి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ అద్దేపల్లి కవిత్వంలో నిజాయితీ కనిపిస్తుందని , ప్రపంచీకరణ విషబీజ ప్రభావాలను అడ్డుకోకపోతే సమాజం స్వరూప స్వభావాలు ఎలా ఉంటాయో ఈ దారి ఎక్కడికి పోతుంది కవితలో చక్కగా ఆవిష్కరించాలని ఆయన అన్నారు.

. శ్రీ శ్రీ కళావేదిక జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ మాకే బాలార్జున సత్యనారాయణ మాట్లాడుతూ అక్షరాలు ఆయుధంగా మలిచి సామ్రాజ్యవాద ప్రపచీకరణ పై విసిచుకుఫడిన తెలుగు కవుల్లో అగ్ర తాంబూలం అద్దేపల్లి దని ఆయన అన్నారు.. డాక్టర్ అద్దేపల్లి చిత్రపటానికి ప్రముఖ కవులు బీ.వి.వీ సత్యనారాయణ, డాక్టర్ నల్లా నరసింహామూర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వర్ధమాన రచయిత్రి ఆకోండి ధన్వంతరి, డాక్టర్ శ్రీపాద రామకృష్ణ, కడలి రామకృష్ణారావు, కత్తుల ఆనందరావు,పసల పూడి సతీష్, కడలిసత్యనారాయణ పోలిశెట్టి అనంతలక్ష్మి దేవి, పాల్గొన్నారు..

# అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్వడా కార్యక్రమం నిర్వహణ



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, ( వెంకటేష్ )ఏప్రిల్ 19,టేకులపల్లి ఐసిడిఎస్ సిడిపీఓ మంగతారా పర్యవేక్షణలో టేకులపల్లి సెక్టార్ లో సెక్టర్ సూపర్వైజర్ కె.అనురాధ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం శనివారం నిర్వహించారు. మండలంలోని తొమ్మిదో మైలుతండా జిపిలో అంగన్వాడి కేంద్రంలో సిబి ఈవెంట్స్ కార్యక్రమం నిర్వహించారు. తల్లులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని, వెయ్యి రోజులు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఒక గర్భిణీకి శ్రీమంతం అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెల్త్ సూపర్వైజర్ విజయ, ఎఎన్ఎమ్ ఎల్లమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, జీపీ సెక్రటరీ కృష్ణకుమారి, తల్లులు, పిల్లలు, కిషోర్ బాలికలు, అంగన్వాడీ టీచర్స్ సంధ్య రాణి. నీ రోజా, రాంబాయి, నాగఫణి, ఆయా రాజి పాల్గొన్నారు. గంగారం సెక్టార్ పరిధిలోని చింతోనిచెలక, మద్రాస్ తండా సెక్టార్ పరిధిలోని కొండంగులబోడు, శాంతినగర్ అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్వడా కార్యక్రమాలు నిర్వహించారు.

# కొరటికల్ గ్రామంలో బడి బాట పై గ్రామ సభ





సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూరు(ఎం) మండలంలోని కొరటికల్ గ్రామంలో బడి బాట కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దడిపల్లి వెంకన్న తో పాటు ఉపాధ్యాయులు గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ పనిలో కాకుండా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక , ఉన్నత పాఠశాల లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనం ఉచిత పుస్తకాలు దుస్తువులు అందజేయడంతో పాటు ఉత్తమ విద్యను అందిస్తుంది అన్నారు.ఉత్తమ విద్యతో పాటు కంప్యూటర్ విద్యా, అమ్మాయిల ఆత్మ రక్షణ కోసం కరాటే ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గ్రామంలోని మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు యువకులు మేధావులు గ్రామ ప్రజలు పాఠశాల ఆబివృద్ధి కోసం సహాయ సహకారాలు అందజేస్తూ సహకరించాలని కోరారు. గ్రామంలోని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చదివే విధంగా అవగాహన కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్,మాజీ సర్పంచులు కోల సత్తయ్య, పెండెం పురుషోత్తం పెండెం లక్ష్మీనారాయణ,జోగు దేవయ్య, మాజీ ఎంపీటీసీలు కట్టెకోల హనుమంతు గౌడ్, కందటి అనంతరెడ్డి, అల్లూరి సీతారామరాజు యువజన సంఘం నాయకులు గాడిపల్లి ఉదయ్ కుమార్,వెలిమేనేటి మహేష్,కోల సోమేష్,లగ్గల నరహరి,జంపాల బుచ్చయ్య,గ్రామ పెద్దలు నరుకుడుబిందేల సైదులు, రాగటి యాదగిరి శ్రీరాముల భవనా ఋషి,పోలిశెట్టి నర్సయ్య, మహేశ్వరం మధుసూదన్, చామకూర నారాయణ, లింగయ్య, చుంచు శ్రీనివాస్,చుంచు ఆంజనేయులు,చిన్నం లక్ష్మయ్య, కట్టేకోల సత్తయ్య, ఉపాధ్యాయులు చిన్నం స్వామి,రవి కుమార్,వర ప్రసాద్,శ్రీనివాసాచారి,అనురాధ,వెంకటేష్, వీణా గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా మండల కేంద్రంలో

ఏప్రిల్ 19 ( సీ కే న్యూస్) చేగుంట : దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు చేగుంట మండల అధ్యక్షులు వడ్ల నవీన్, మండల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహింస్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తూప్రాన్ టోల్ ప్లాజా నుండి వందల సంఖ్యలో కార్లలో చేగుంట బస్టాండ్ వద్దనుండి, అనంతరం ర్యాలీగా గాంధీ చౌరస్తా వరకు వెళ్లారు, జై కాంగ్రెస్, జై చెరుకు శ్రీనివాస్ రెడ్డి, జై శ్రీనన్న, నినాదాలు చేస్తూ, గాంధీ చౌరస్తా వద్ద చెరుకు శ్రీనివాస్ రెడ్డికి క్రేన్ సాయంతో భారీ గజమాలతో సన్మానం చేశారు, మరియు కేక్ కట్ చేసిన అభిమానులు, మరోసారి కాంగ్రెస్ నిదానాలతో నాయకులు కార్యకర్తలు ఒకరికి ఒకరు కేకును తినిపించుకోవడం జరిగింది, జన్మదిన వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ, మండల కమిటీ, వివిధ గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు,



# ఘనంగా మాజీ మంత్రి పువ్వాడ జన్మదిన వేడుకలు..





**సి కె న్యూస్ ప్రతినిధి:** మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మమత ఆసుపత్రి నందు తన తండ్రి పువ్వాడ నాగేశ్వరరావు తో కలిసి కేక్ కట్ చేసారు. అనంతరం మమత నందు అజయ్ కుమార్ ఇంటివద్ద పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురి శుభాకాంక్షలు అందు కున్నారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజే యుటకు అన్ని నియోజకవర్గాల నుండి భారీగా బి ఆర్ యస్ పార్టీ శ్రేణులు తరలివచ్చారు. అనంతం మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ నేను గత పది సంవత్సరాలుగా ప్రజల మధ్యలోనే అందర్ని నా కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రతి సంవత్సరం నా పుట్టినరోజు వేడుకలు జరుపుకుం టున్నాను అది నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. నేను నా 59వ పుట్టినరోజు జరుపుకొని 60వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నానని ఇకనుండి నేను ఒక సీనియర్ నాయకుడిగా నా ప్రస్థానం కొనసాగుతుందని అందరు సీనియర్ నాయకులతో కలిసి పని చేస్తానని అన్నారు.

ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో గజమాలను క్రేన్ సహాయంతో వేసి ఘనంగా సత్కరించారు.

యూత్ నాయకులు మాటేటి కిరణ్,మున్నా,చంటి, ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మరియు మాజీ ఎమ్మెల్యే మదనలాల్,డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సీనియర్ నాయకులు యస్ బి ఐ టి చైర్మన్ ఆర్ జె సి కృష్ణ,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మండల అధ్యక్షుడు వీరు నాయక్,మాజీ గ్రంధాలయ చైర్మన్ ఖమర్,సి డబ్ల్యూ సి చైర్మన్ భారతి రాణి,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్,జేఏసీ బిచ్చాల తిరుమలరావు,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు,కార్యదర్శి మెంతుల శ్రీశైలం,రైస్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు,రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సభ్యులు మల్లాది వాసుదేవరావు,సాంబశివరావు,రావ ూరావు టి ఎన్ జి ఓ నాయకులు అఫ్జల్ హాసన్,మహిళా నాయకురాలు కొల్లు పద్మ,పల్లా రాజశేఖర్,షకీనా మరియు పలువురు ప్రముఖులు, నాయకులు,కార్యకర్తలు కలిసి శు భాకాంక్షలు తెలిపారు.









